


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 261 | కర్నూలు | గురువారం అక్టోబర్ 23 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# పెట్టుబులు లక్ష్యంగా చంద్రబాబు సమావేశాలు

**తొలిరోజు పలు రంగాల ప్రముఖులతో చర్చలు**

**ప్రధాని మోడీ చొరవతో దేశంలో విప్లవాత్మక మార్పులు**

**చంద్రబాబుకు ప్రవాసుల ఘనస్వాగతం**



అమరావతి,అక్టోబర్22(శ్రీచక్ర) :దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ రంగాలకు చెందిన సంస్థలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చంద్రబాబు చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చంద్రబాబు వారికి వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈలో తన తొలిరోజు పర్యటనను బుధవారం ప్రారంభించారు. దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సీఎం అన్నారు. భారతదేశం బ్రాండ్‌ను.. ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రధాని మోదీ పర్యటించినన్ని దేశాలు మరే ఇతర ప్రధాని పర్యటించలేదని చెప్పారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం - పెట్టుబడులు పెరగడానికి ప్రధాని కృషే కారణమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. యూఏఈలోని వివిధ దేశాలకు చెందిన సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని సీఎం వెల్లడించారు. యూఏఈలో ఉన్న తెలుగు వారికి ఇండియన్ ఎంబసీ సహకారం అందించే అంశంపై భేటీలో చర్చ జరిగింది. ఆయా దేశాల్లో ఉన్న 4.08 లక్షల మంది తెలుగు ప్రజలకు అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే యూఏఐ పర్యటనపై బయలుదేరిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం దుబాయ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో సీఎంకు ఘనస్వాగతం లభించింది. స్థానిక భారతీయ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, తెలుగుదేశం పార్టీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ, దుబాయ్ నగర శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వేశరరావు, ముక్కు తులసి కుమార్, తెలుగు సంఘం అధ్యక్షుడు మసీయోద్దీన్, ఇతర అధికారులు సీఎంకు స్వాగతం పలికారు. చంద్రబాబును ఆహ్వానించేందుకు ప్రవాసాంధ్ర మహిళలు కూడా పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. యూఏఈలో సీఎం మూడు రోజులపాటు పర్యటించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ప్రవాసీయులు భారీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి



అన్ని గల్ఫ్ దేశాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు దుబాయ్‌కు బయలుదేరుతున్నారు. ప్రవాసీయుల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రవాసాంధ్ర భరోసా అనే వినూత్న బీమా పథకాన్ని దుబాయ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ పథకం వల్ల ఆపదలో ఉన్న ప్రవాసీయులకు, వారి కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాధాకృష్ణ పేర్కొన్నారు. మరణించిన సందర్భాల్లో రూ.10 లక్షల వరకూ పరిహారాన్ని ఈ పథకం కింద అందించనున్నట్లు వివరించారు.

# కూటమి వచ్చాక పెట్టుబడుల వెల్లువ

**5వరకు ఇళ్లకు దరఖాస్తులకు అవకాశం**

**గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి**

అమరావతి,అక్టోబర్22(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ.7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక పక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 'ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానం అమలుపై వైకాపా నిరసనలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మంత్రి పార్థసారథి అన్నారు.



# అత్యాచారలకు పాల్పడితే కఠిన శిక్షలు

**మహిళల జోలికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం**

**గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటనపై లోకేశ్**

అమరావతి,అక్టోబర్22(శ్రీచక్ర) అత్యాచార ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయం, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే




విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్22((శ్రీచక్ర) :అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి.

# ఐదేండ్లలో మెడికల్ కాలేజీ నిర్మాణం జరగలేదు

**పీపీపీ మోడల్‌లోనే కాలేజీల నిర్మాణాలు**

**: మంత్రి సత్యకుమార్ యాదవ్**



అమరావతి, అక్టోబర్22(శ్రీచక్ర) : మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. ఐదు వేలకోట్ల పనులకు ఐదు వందలకోట్ల పనులు చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో పది మెడికల్ కళాశాలలు పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు. జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు. ఆయన వచ్చి కట్టే వరకు విద్యార్థులు నష్టపోయారని.. అయినా జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే డెబ్బై శాతం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలను కాశారా అంటూ ఫైర్ అయ్యారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారని మంత్రి మండిపడ్డారు. ఉద్దానం విషయంలో కూడా రాద్ధాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# వాయుగుండంపై ఏపీ సర్కారు అలర్ట్

అమరావతి, అక్టోబర్22(శ్రీచక్ర) : బంగాళా ఖాతంలోని తీవ్ర అల్పపీడనం రాబోయే 12 గంటల్లోపు వాయు గుండంగా బలపడనున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమ త్తమైంది. ఉ త్తర తమిళనాడు, పుదు చ్చేరి, దక్షిణకోస్తా తీరాల వైపు కదు లుతూ ఆ తదుపరి 12 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో అతిభారీ వర్షాల నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో హోం మంత్రి అనిత బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని.. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు



చేయరాదని సూచించారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు అధికారులకు తెలియజేశారు. సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హోంమంత్రి అనిత వినతి చేశారు.

# సంపాదకీయం

## కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే!

పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి,ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిస్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్లో తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. పోలవం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియ జేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి.

# అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

**నగరపాలక యంత్రాంగానికి కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**



కర్నూలు, అక్టోబర్ 22 (శ్రీచక్ర): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ యుద్ధ ప్రాతిపదికన సహాయక, పునరావాస ఏర్పాట్ల చర్యలు చేపట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని అధికారులు, సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండి, తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకరమైన శిథిలావస్థలో ఉన్న భవనాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి, తక్షణమే సురక్షిత ప్రాంతాలకు/పునరావాస కేంద్రాలకు తరలించాలని, నగరంలో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీలు, కాలువల్లోని పూడిక, అడ్డంకులను వెంటనే తొలగించి నీరు సాఫీగా పారేలా చూడాలని సూచించారు. పోలీసులు, రెవెన్యూ, ఆర్ ఆ బి, నీటిపారుదల (ఇరిగేషన్), విద్యుత్ వంటి అన్ని శాఖల అధికారులతో నియమింపబడిన నోడల్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నోడల్ అధికారులు, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు కార్యదర్శులు విధుల్లో ఉండి తమ పరిధిలోని ప్రాంతాలను గంట గంటకు పర్యవేక్షించాలని, తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో ఉండేవారికి త్రాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రజల నుంచి ఫిర్యాదులు, సందేహాలు స్వీకరించడానికి కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో నెంబర్ 08518221847 లేదా 7422992299 లకు కాల్ చేయాలని కోరారు. ఈ అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నగరపాలక సంస్థ అధికారుల, సిబ్బంది సెలవులు అన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# రాఘవుడి సేవలో కర్ణాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డి కే. శివకుమార్





మంత్రాలయం , అక్టోబర్ 22,(శ్రీచక్ర) : ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డి.కే శివకుమార్ కుటుంబ సభ్యులతో బుధవారం మంత్రాలయంలోని వీఐపీ వసతి గృహానికి వచ్చారు. అక్కడ నుంచి మఠానికి చేరుకున్న డిప్యూటీ సీఎం డికే శివకుమార్ దంపతులకు మఠం ఏఏఓ మాధవ శెట్టి , మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు , వెంకటేష్ జోషి , కోనపూర్ సురేష్ , అనంతపూరాణిక్ , సహాయ మేనేజర్ ఐపి నరసింహా స్వామి పూలమాలలు వేసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి ,మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారితోపాటు రాష్ట్ర మంత్రి బసవరాజు , తెలంగాణ మంత్రి వాకిటి శ్రీ హరి రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి ,మంత్రాలయం సిఐ రామాంజులు , తహశీల్దార్ రమాదేవి , ఎస్ఐ , శివాంజుల్ , రాయచూరు ఎమ్మెల్యే , రాయచూరు జిల్లా ఎస్పీ ,డిఎస్పీ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన డార్మెంటరీ నిర్మాణానికి భూమి పూజ

**-పీఠాధిపతులుతో కలిసి గోశాల ,పుష్కరిణి ని సందర్శించిన కర్ణాటక డిప్యూటీ సీఎం**






మంత్రాలయం , అక్టోబర్ 22, (శ్రీచక్ర) : సుయతీంద్ర వసతి నిలయం ప్రక్కన రాఘవేంద్రస్వామి మఠం నూతన నిర్మిస్తున్న డార్మెంటరీ ని మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ,కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ , టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తో కలిసి బుధవారం భూమి పూజా చేసి , శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం కోసం ఆధునికీకరణ తో డార్మ్ంటీరీ నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. అంతకు ముందు కొండపురం ఆంజినేయస్వామి దేవాలయం ప్రక్కన ఉన్న గోశాలను , బృందావన డార్డెన్ ఎదురుగా ఉన్న నూతన పుష్కరిణి ని పీఠాధిపతులతో కలిసి సందర్శించారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి , టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. వారి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవ శెట్టి , మేనేజర్ వెంకటేష్ జోషి , సురేష్ కోన్ పూర్ , సహయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి , అనంత పూరాణిక్ , టీడీపీ మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి , అమర్నథ్ రెడ్డి , కృష్ణ మోహన్ రెడ్డి , భరద్వాజ్ శెట్టి , రాయచూరు జిల్లా ఎస్పీ , డిఎస్పీ , మఠం అధికారులు , కాంగ్రెస్ నాయకులు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సిఎం డి కే శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాంపురం రెడ్డి సోదరులు



మంత్రాలయం , అక్టోబర్ 22, (శ్రీచక్ర) : శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డి.కే శివకుమార్ ,కర్ణాటక ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్సీ వై. శివ రామిరెడ్డి మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి లుమర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి బోకే అందజేసి సన్మానించారు. వారితో పాటు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి , కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , కోసిగి మండలాధ్యక్షులు మురళీ రెడ్డి , పెద్దకడుబూర వైఎస్సార్ సీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి యువనాయకులుదశరథ రెడ్డి , వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శ్రీ మఠంలో బలిపాడ్యమి వేడుకలు

**మూల రాములకు మహా పంచామృతాభిషేకంతో పూజలు**

మంత్రాలయం , అక్టోబర్ 22,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో బలిపాడ్యమి వేడుకలు మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బలిపాడ్యమిని పురస్కరించుకుని పీఠాధిపతులు మూల రాములకు మహా పంచామృతాభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మూలరాములకు ,దిగ్విజయరాములకు,జయరాములకు పవిత్ర గంధ లేపన చేశారు. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , రాఘవేంద్రస్వామి ఘూల బృందావనాన్ని దర్శించుకున్నారు భక్తులకు పీఠాధిపతులు మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలను మరవద్దు

**అమరవీరుల ఇళ్ళను సందర్శించిన పోలీసులు**

**అమరవీరుల కుటంబాలకు అండగా నిలవాలి**

**వారోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలి**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, ఆక్టోబర్ 22 (శ్రీచక్ర): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హోలగుంద ఎస్సై దిలీప్ కుమార్ బుధవారం హెబ్బటం గ్రామంలో 2008 సంవత్సరంలో అమరుడైన బిఎస్ఎఫ్ జవాన్ బి రామాంజనేయులు గారికి నివాళులు అర్పించారు. ఆర్ ఐ జావేద్ , ఆర్ఎస్ఐలు హుస్సేన్,మాదప్ప , సురేష్ రెడ్డిలు కర్నూలులో కొండా రెడ్డి బురుజు దగ్గర ఉన్న పోలీస్ క్వార్టర్స్ లో అమరుడైన గన్ మెన్ రాముడు ఇంటిని, కర్నూల్ బీ క్యాంపులో ఉన్న ఆర్ఎస్ఐ నరసింహులు ఇళ్లను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .వారోత్సవాలలో ఈనెల 31 వరకు అమరుల గ్రామ సందర్శన, చర్చా వేదికలు, వక్తృత్వపు పోటీలు, పోలీసు త్యాగాలు, పరాక్రమాల చిత్రాల ప్రదర్శన, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, రక్తదానాలు, సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, అక్టోబర్ 31 న సమైక్యతా దినం , యూనిట్ రన్, సాయంత్రం క్యాండిల్ ర్యాలీతో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగియనున్నాయి. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర వీరుల సేవలు, త్యాగాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని , జిల్లా ప్రజలు, విద్యార్థులు ఈ వారోత్సవాలలో పాల్గొని, పోలీసు అమరుల సేవలను స్మరించుకోవాలని అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.



## అన్నాను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి సోషల్ మీడియా ఇంచార్జ్ రఫీ





మార్కాపురం అక్టోబర్ 22 శ్రీ చక్రమార్కాపురం వైఎస్ఆర్సిపి టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా షేక్ మొహమ్మద్ రఫీ ఈరోజు మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్న రాంబాబు గారకి ఎమర్యాదపూర్వక కలిసి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని మార్కాపురం వైఎస్ఆర్సిపి టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ రఫీ అన్న రాంబాబు కు కోరారు

## తుఫాన్ సందర్భంగా రైతులు పొలాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: మండల వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్

మార్కాపురం అక్టోబర్ 22 శ్రీ చక్రమార్కాపురం మండలంలోని మండల వ్యవసాయ అధికారి వర్షాలు పడుతుండగా ప్రతి, కంది పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో రైతులతో మాట్లాడుతూ ఈ వర్షాలకు ఈ ప్రతి పొలాలలో నీరు నిలబడి ఉన్నట్లయితే వెంటనే ఆ మురుగునీరు బయటకు పోయే విధంగా దారులు లేదా చిన్నచిన్న కాలువలు చేయాలి లేకపోతే ఈ మురుగు నీటికి ప్రతి మొక్కలు ఉరకెత్తి చనిపోవడానికి అవకాశం ఉంది. అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవు అని, అటువంటి పరిస్థితులలో మొక్కలు ఎర్రబడడం, వడలటం, గిడస బారడం, ఎండిపోవడం జరుగుతుంది. దీని నివారణకు 10 గ్రాముల 19 19 లేదా 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ మరియు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ఒక లీటరు నీటికి కలిపి ఐదు నుండి



ఏడు రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని చెప్పారు దీని వలన మొక్కలు తొందరగా కోలుకోవడానికి అవకాశం ఉందని. ఈ వర్షాలకు భూమిలో ఉన్న అధిక తేమకు ప్రస్తుతం పత్తిలో ఉన్న భూతా మరియు కాయ రాలిపోయే అవకాశం ఉంది దీని నివారణకు ప్లాను పిక్స్ 2ఎ.శ్రీ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. భూమి ఆరగానే వీలైనంత త్వరగా అంతర కృషి చేయాలి. దీనివల్ల మొక్క వేలుకు గాలి బాగా తగిలి పోషక లభ్యత బాగా జరిగి మొక్కలు త్వరగా కోలుకుంటాయి. పొలంలో నీరు తీసి అనంతరం ఎకరానికి 20 కిలోల యూరియా మరియు పది కిలోల పొటాషియం ఎరువులను కలిపి మొక్క మొదల దగ్గర వేయాలి. ఈ వర్షాలకు వడలు తెగులు ఆకు మచ్చ తెగులు మరియు వేడుకలు తెగులు ఆశించే అవకాశం కూడా ఉంది. అందువలన వడలు తెగుళ్లు మరియు వేడుకలు తెగుళు గమనించిన వెంటనే కాపర్ ఆక్సిక్ క్లోరైడ్ అనే మందును ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కలిపి నాజిల్ తీసివేసి మొక్క మొదలలో దగ్గర పోసినట్లయితే ఈ తెగులు పొలంలో విస్తరించకుండా ఆగిపోతుంది.

## కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి



మార్కాపురం అక్టోబర్ 22 శ్రీ చక్రమార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారి సతీమణి శ్రీమతి కందుల వసంత లక్ష్మి ఇటీవలే కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మార్కాపురం మండలంలోని జమ్మలపల్లి గ్రామంలో వద్ద వెలసిన శ్రీ ముద్దసానమ్మ తల్లి వారి దేవాలయం వద్ద శ్రీమతి వసంత లక్ష్మి పూజలు నిర్వహించి తదనంతరం కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేషెంట్లు తమ ఆనందం వ్యక్తం చేశారు.

# దాతృత్వం, సేవాగుణం గొప్పవరం

### సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శంసేవే సత్యం సేవే నిత్యం పురస్కారాలు ప్రధానంలో మంత్రి సుభాష్





రామచంద్రపురం, అక్టోబర్ 22( శ్రీచక్ర)నేటి సమాజంలో దాతృత్వం, సేవాగుణం కలిగి ఉండడం గొప్ప వరమని, ఆదిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిర్వహించిన సేవే సత్యం సేవే నిత్యం పురస్కార్ -2025 కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజసేవే పరమావధిగా భావిస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు, వితంతువులకు, మహిళలకు ఉ ద్యోగ ఉపాధి అవకాశాలు కోసం జాబ్ మేళాలో నిర్వహించి తమ వంతు పాత్రను పోషిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. సమాజం నుంచి మనం ఏమి పొందామని కాకుండా సమాజానికి మనం తిరిగి ఏమి ఇచ్చాం అనే ఆలోచన గొప్పదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం పేబ్యాక్ టు ద సొసైటీ నినాదం అన్నారు. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలని ఈ అవార్డులు ప్రధానం చేయడం ఆనందకరమన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సాటివారి కష్టాల్లో సహాయ పడటం లో ఉన్న సంతృప్తి మరి ఎక్కడా దొరకదు అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం ప్రజలు రుణం తీర్చుకునే అవకాశం సామాజిక సేవల ద్వారా కలిగిందన్నారు. ఇకనుంచి ప్రతి ఏటా తన పుట్టినరోజున అక్టోబర్ 20న ఈ అవార్డుల ప్రధానోత్సవం కొనసాగిస్తామన్నారు. అందరినీ ప్రేమించు అందరినీ సేవించు ఎప్పుడూ సాయం చేయి ఎవరిని బాధించకు అనే మానవత్వపు సందేశాలతో ముందుకు సాగుతామని వెల్లడించారు. జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తసంబంధీకులు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో సేవే కర్తవ్యంగా సొంత నిధులను వెచ్చించి ఎంతోమందికి దారి చూపుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందరికి ఆదర్శం అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాము ఎప్పుడు అండగా ఉండి వెన్ను దన్నుగా నిలుస్తామన్నారు. సత్యం వాసంశెట్టి ట్రస్టు సేవలు నియోజవర్గ పేదలు పాలిట వరమన్నారు. అనంతరం సమాజానికి పలు రూపాల్లో సేవలు అందిస్తున్న ఐదుగురు ప్రతిభావంతులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం చేసారు. అవార్డు గ్రహీతలు వీరే రాజా కాకర్లపూడి నరసరాజు మాజీ మున్సిపల్ చైర్మన్, వెల్ల కామెర్ల మందును ప్రజలకు అందిస్తూ సేవలు అందిస్తున్న గుండుభోగుల లక్ష్మణరావు, నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ (జనసేన ఇన్చార్జి ), కొప్పిశెట్టి శ్రీకృష్ణ సాయి (రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు), అంగవైకల్యాన్ని అధిగమించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎన్నికైన కసిరెడ్డి సత్తిబాబును, ఆయనకు అన్నీ తానై నడిపించిన సోదరుడు సురేష్ ను అవార్డులతో మంత్రి సుభాష్ జ్ఞాపికలు, దుసశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు పాల్గొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సభలో కొనియాడారు

## మానవాళికి మొక్కలు ప్రాణాధారం చెట్లను సంరక్షించుకోవాలి

### కాలుష్యాన్ని తగ్గించాలి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన మంత్రి సుభాష్



రామచంద్రపురం, అక్టోబర్ 22( శ్రీచక్ర)మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని, వాటిని మనం ఎల్లప్పుడూ పరిరక్షించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జన్మదినం సందర్భంగా స్థానిక పసలపూడి జంక్షన్ నుంచి వి ఎస్ ఎం కళాశాల వరకు జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ 70 వసంతాల జన్మదిన వేడుక సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఒక్కో వసంతానికి గానుఒక మొక్క చొప్పున 70 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటితే వాతావరణ కాలుష్యం తగ్గి హరితవనం ఏర్పడుతుందన్నారు. ఒకేసారి 70 మొక్కలను ట్రీ గార్డ్ రక్షణతో నాటడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మంత్రి సుభాష్తో కలిసి మొక్కలు నాటారు. తన పుట్టినరోజున పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం కూడా తల పెట్టామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పచ్చదనం -పరిశుభ్రత కు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇప్పటికే నిరుపేదలకు బడ్డీ కొట్లు అందచేత, పలు చోట్ల అన్నదానాలు, ఆస్పత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలుపంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఏఈ సునీల్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు, ఉండవిల్లి శివ, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్,సంపత్ సత్యనారాయణమూర్తి, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పలువురు కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటారు. తొలుత పసలపూడి జంక్షన్ లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# ఎస్.రాయవరం మండలంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ

### ఒకవైపు అభివృద్ధి-మరోవైపు సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు వెలుతుంది
### గత ప్రభుత్వంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధి జరగలేదు ఫించన్ లు 2 వేలు నుండి 3 వేలు చేయడానికి జగన్ కు ఐదు సంవత్సరాలు పెడితే,సీఎం చంద్రబాబు మాత్రం ఒకేసారి 1000 రూపాయలు పెంచారు.
### ఎన్డియే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది.పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కంచుకోట -హోం మంత్రి వంగలపూడి అనితవస్





రాయవరం, అక్టోబర్ 22(శ్రీ చక్ర ):అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని యస్ రాయవరం మండలంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. అనంతరం యస్ రాయవరం గ్రామంలో మంత్రులు పర్యటించారు.గ్రామ ప్రజలు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతలతో స్వాగతం పలికారు.యస్ రాయవరంలో మంత్రులు ముందుగా మహాకవి గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు వెళ్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధి చూడలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒకేసారి పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఎన్డియే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో మేలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం త్వరలో ఇవ్వనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలోనే లక్ష ఉద్యోగాలు కల్పించనున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో బల్క్ డ్రగ్ పార్క్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అప్పుడు పాలాభిషేకాలు చేసి, ఇప్పుడు ధర్నాలు చేయడం విచారకరమని అన్నారు.ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, మెడికల్ కాలేజీల అంశంపై తప్పుడు ప్రచారం జరుగుతోందని విమర్శించారు. ఎన్డియే ప్రభుత్వ ధ్యేయం రాష్ట్ర అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. తెలుగు ప్రజలు గర్వించే వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.గత ఎన్నికల్లో 44 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డియే కూటమి కట్టుబడి పనిచేస్తోందని, కూటమిని విడగొట్టే ప్రయత్నాలను చేస్తురన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుండి టీడీపీలో చేరిన యస్ రాయవరం జడ్పీటీసీ కాకర దేవి, పలువురు వైసీపీ నేతలను మంత్రులు స్వాగతించారు. గ్రామ ప్రజలు యస్ రాయవరం నుండి పెనుగొల్లు వరకు రహదారి నిర్మాణం కోరగా, త్వరలో ఆ రహదారి శంకుస్థాపన చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా యస్ రాయవరంలో జూనియర్ కాలేజ్ మంజూరు అయినట్లు మంత్రి ప్రకటించారు. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, జనసేన పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ గెడ్డం బుజ్జి, ఎన్డియే కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ పై దాడికి నిరసనగా ఆర్డీవోకు వినతిపత్రం



రామచంద్రపురం, అక్టోబర్ 22( శ్రీచక్ర)సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ గావాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా దళిత సంఘాలు ప్రజా నాయకులు ఆధ్వర్యంలో పలువురు నిరసన తెలియజేశారు. ఈ మేరకు బుధవారంరామచంద్రపురం పట్టణలో ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలు దళిత సంఘాలు, నాయకులు,ప్రజాసంఘాలు, బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళ సంఘాలతో ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిన్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిన్నూ నిరనన తెలియజేసారు.అనంతరం ఆర్డీవో కార్యాలయం నందు నందు డిటి కి వినతి పత్రం అందజేశారు.

## కొమరం భీమ్ విగ్రహా ఆవిష్కరణ



జీలుగుమిల్లి సెప్టెంబర్ 22 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి గ్రామంలో బుధవారం కొమరం భీమ్ జయంతి సందర్భంగా జీలుగుమిల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతి స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప గిరిజన యోధుడు కొమరం భీమ్ త్యాగాలు స్ఫూర్తిదాయకం అన్నారు ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ విగ్రహ దాత జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్. అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరరావు. పసుపులేటి రాము .సర్పంచ్ చిర్రి జగదాంబ. జడ్పిటిసి మల్లం వసంతరావు. ఎంపీపీ కోర్స పోచమ్మ .ఎంపీటీసీ సున్నం సురేష్. నాలి శ్రీనివాస్ .కోర్స వెంకటేశ్వరరావు. కొమరం భీమ్ యూత్ చిర్రి శ్రీనివాస్ .చిర్రి వెంకటేశ్వరరావు .పద్దం వెంకటకృష్ణ తెల్లం హేమంత్ ఆదివాసీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేకాట సిబరాంపై దాడి:సీఐ మల్లికార్జున రావు

**11 మంది పోలీసు అదుపులో రూ.19.20 లక్షల నగదు, 17 మొబైల్ ఫోన్లు, 2 బైకులు స్వాధీనం, ఒక కారు సీజ్**

పరవాడ, అక్టోబర్ 22(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి. విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో, పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద ఎత్తున చేపట్టిన దాడిలో పేకాట (కోత ఆట) నిర్వాహకుడిని సహా 11 మందిని పోలీస్ అదుపులోకి తీసుకొని రూ.19.20 లక్షల నగదు, 17 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, ఒక కారు సీజ్ చేశారు.తేది 21.10.2025 న రాత్రి 9.00 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారంపై పరవాడ పోలీస్ స్టేషన్ సీఐ ఆర్. మల్లికార్జునరావు నేతృత్వంలో హెచ్‌సీలు సాయి సంతోష్, లోవరాజు, పీసీలు జి.ఎస్.ఎస్.వి. నాయుడు, పి. నాయుడు, జి. శ్రీనివాసరావు కలిసి నక్కవానిపాలెం గ్రామ శివారులో దాడి చేయగా, కొంతమంది వ్యక్తులు వలయంగా కూర్చుని డబ్బును పణంగా పెట్టి కోత పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు.పోలీసులు వెళ్ళగానే కొందరు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో 11 మందిని అదుపులోకి తీసుకొని మిగతావారు తప్పించుకున్నారు. దర్యాప్తులో ప్రధాన నిర్వాహకుడిగా జెర్రిపోతుల శివ (30 సంవత్సరాలు), డోంకాడ కాలనీ, అగనంపూడి గుర్తించబడ్డాడు. ఇతడు లంకెలపాలెం వద్ద ఒక రెస్టారెంట్ నడుపుతూ పేకాటను ఆర్గనైజ్ చేస్తున్నాడని ఒప్పుకున్నాడు.తన వద్ద మరియు ఇతరుల వద్ద నుండి మొత్తం రూ.19,20,300/- నగదు, 17 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, ఒక హ్యుందాయ్ ఐ 20 కారు, 10 కొత్త పేక కట్టలు, 52 ఆడుతున్న పేక ముక్కలు, 2 చార్జింగ్ లైట్లు, 2 టార్పాలిన్లు మరియు ఒక రాగన్ బ్యాగ్ స్వాధీనం చేసుకోబడినవి.అదుపులోకి తీసుకున్న వారిపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ మరియు భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ) చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించ బ డుతుంది. పోలీసులు ప్రజలకు సూచనగా ? పేకాట, జూదం, గేమింగ్ లాంటి కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీ న ు క ు ం టా మ ు ని హెచ్చరించారు.



## ద్రాక్షారామంలో ఆత్మనిర్భర్ భారత సంకల్ప అభియాన్





రామచంద్రపురం, అక్టోబర్ 22( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు, ఆత్మనిర్భర్ భారత్ కో కన్వీనర్ కొత్తపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ముఖ్య అతిథిగాను,అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు వక్తగాను, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, వాడ్రేవు వెంకటరావు,బిజెపి నాయకులు పి.కె.రాఘవేంద్ర, అవసరాల వెంకటరమణ మూర్తి,హసన్ బాద గ్రామ సర్పంచ్ ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా బిజెపి వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్త చిట్టిబాబు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆదేశానుసారం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పాన్ని,ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ నినాదంతో,బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తద్వారా దేశ స్వయం సంవృద్ధికి దోహద పడాలని కోరారు.అనంతరం అందరూ కలిసి ఆత్మనిర్భర్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, గంగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు,రామచంద్రపురం పట్టణ బిజెపి అధ్యక్షుడు దునే శ్రీను,కాజులూరు బిజెపి మండల అధ్యక్షుడు పుణ్యవంతుల శివాజీ, ఆరెస్సెస్ నాయకులు బి.వి.బి.ఎల్.నారాయణ, రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐజర్ లో ఘనంగా 'స్వచ్ఛోత్సవ్

**సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**




తిరుపతి, అక్టోబర్ 22(శ్రీచక్ర):కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో బుధవారం 'స్వచ్ఛోత్సవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ ఐజర్ లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి స్వచ్ఛతే సేవ?2025 కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సదస్సులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొనే స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణ సవాళ్లకు ఐజర్ విద్యార్థులు, శాస్త్రవేత్తలు వినూత్న పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న పట్టణీకరణ,మారుతున్న ప్రజా అలవాట్లతో దేశం ఎదుర్కొనే పారిశుధ్య, పర్యావరణ సమస్యల పరిష్కారమే మానవాళి మనుగడకు కీలకమని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ అభియాన్ 2014లో ప్రారంభించిన నాటినుంచి గ్రామాలలో, పట్టణాలలో స్వచ్ఛత పట్ల సమాజంలో పెరిగిన అవగాహన సానుకూల ఫలితాలనిస్తున్నదని రమేష్ చంద్ర వివరించారు. ఆరు లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన నుంచి బయటపడగా, దేశంలో 85 శాతానికి పైగా గృహాలలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, తద్వారా ఆరోగ్య, ఆర్థిక సూచికల్లో భారత్ పైకి చేరుతున్నదని తెలిపారు. దేశాన్ని 2047 కల్లా వికసిత భారత దేశంగా ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి ప్రతి పౌరుడు పరిశుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, 'పరిశుభ్రతే సేవ' అనే సందేశాన్ని ఇవ్వడమే స్వచ్ఛతా హి సేవ ముఖ్య ఉద్దేశమని రమేష్ చంద్ర తెలిపారు.భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హుస్సేన్ భుక్య మాట్లాడుతూ, కళాశాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్లాస్టిక్ రహిత కళాశాలగా మార్చడంలో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కుమార్ హిమాన్షు శేఖర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కళాశాల ఆవరణలో మొక్కలు పెంచుతున్నామని అందులో భాగంగా అమ్మ పేరిట ఒక్క మొక్క అనే కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి మొక్కలు యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. స్వచ్ఛతే సేవ ఇతివృత్తంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.అందరూ స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి**

**కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్**






తిరుపతి,అక్టోబర్ 22(శ్రీచక్ర) జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరావతి నుంచి హోమ్ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య డిఆర్ఓ నరసింహులు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ హోం మంత్రికి వివరిస్తూ ఈశాన్య రుతుపవనాల ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి సూళ్లూరుపేటలో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, తడ, వాకాడు, కోట తీర ప్రాంతంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితిని తెలుసుకోవడం పాటు పునరావాస హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు రేణిగుంటలో ఎక్కువ వర్షపాతం వలన అక్కడ కొన్ని కాలనీలోనీ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని అన్నారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ టెస్టింగ్ కూడా జరుపుతున్నామని తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ భారీ వర్షం కారణంగా జిల్లాల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్తు అంతరాయం లేకుండా సంబంధిత శాఖ వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. పీహెచ్సీ సెంటర్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని డ్యాములు నీటి నిల్వ స్థాయిని తెలుసుకుంటూ ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించాలన్నారు. రేపు కూడా వర్షాలు అధికంగా ఉండడం వలన జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలలో సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వర్షపాత నమోదు వివరాలను, రిపోర్టులను తెలియజేసేలా ఉండాలని తెలిపారు.

## రైతులు అధిక వర్షాలలో ఉద్యాన పంటల లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**ఉద్యానవన శాఖ అధికారి రమేష్ రైతులకు పలు సూచనలు**

మార్కాపురం అక్టోబర్ 22 శ్రీ చక్రమార్కాపురం తిప్పాయపాలెం గ్రామంలో వర్ష ప్రభావానికి లోనైనటువంటి మిరప తోటలను పరిశీలించడం జరిగినది, అధిక వర్షాల్లోఉద్యాన పంటల్లో (మిరప మరియుకూరగాయలు)తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించడం జరిగినది,ప్రస్తుతం కురుస్తున్న వర్షాల లో పొలంలోని నీలువ నీటిని ఎప్పటికప్పుడు పొలంలో నుంచి బయటికి పంపించే ఏర్పాట్లు చేయవలెను. వర్షం కొంత మేరకు తగ్గిన వెంటనే పైపాటుగాఎరువులు అనగా మైక్రో న్యూట్రియన్స్ మిక్చర్ 5 గ్రాములు ఒక లీటర్ కి మరియు తెగుళ్ల మందు అనగా బ్లైట్ టాక్స్ లేదా బావెస్టిన్ మూడు గ్రాములు ఒక లీటర్ కి పై పాటుగా వారానికి రెండుసార్లు పిచికారి చేసినట్లయితే తెగుళ్లను నివారిస్తూ పోషకాలను మొక్కలకు అందజేయవచ్చని తెలియజేయడం జరిగినది. ఉద్యానవన శాఖ అధికారి పి రమేష్ రైతులకు పలు సూచనలు చేశారు



## వృద్ధాశ్రమంలో గాయం సీత మహాలక్ష్మమ్మ 11వ వర్థంతి వృద్ధులకు అన్నదానం చేసిన కుటుంబ సభ్యులు



మార్కాపురం అక్టోబర్ 22 శ్రీ చక్రమార్కాపురం.తల్లిపాలు జడ్పిటిసి వెన్నా ఇందిరా మాతృమూర్తి గాయం సీతా మహాలక్ష్మమ్మ 11వ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పెద్దారికట్ల లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆమె కుమార్తెలు వెన్నా ఇందిరా,ఉడుములపద్మా,కుటుంసభ్యులు వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించమన్నారు. తమ తల్లి వర్ధంతికి ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవ, సహాయక కార్యక్రమాలు చేయడానికి దయచేసి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి వృద్ధులకు సేవలు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెన్నా ఇందిరా భర్త వి హెచ్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ఉడుముల పద్మ భర్త ఉడుముల జగన్మోహన్ రెడ్డి,కుటుంబసభ్యులు పాలుగున్నారు




# ఒకప్పుడు హాకీ, జావెలిన్ ప్లేయర్.. కట్ చేస్తే వరల్డ్ కప్‌లో ఫినిషర్..!

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. అదిరే ఆటతో వరుసగా ప్రత్యర్థులకు చెక్ పెడుతూ తొలి ఐసీసీ ట్రోఫీ కలను సాకారం చేసుకునే దిశగా దూసుకెళ్తోంది. ఒత్తిడిలోనూ అద్భుత విజయాలు సాధిస్తున్న సఫారీ టీమ్‌కు కొండంత బలం మాత్రమే ఒకేఒక్కరు. ఆమే ఆల్‌రౌండర్ నడికెనే డీక్లెర్క్ విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగుతూ.. అలవోకగా సిక్సర్లు బాదేస్తూ.. ఒంటిచేత్తో జట్టుకు భారీ స్కోర్లు అందిస్తోందీ ఫినిషర్. టీనేజ్‌లో హాకీ, జావెలిన్ త్రోలో రాణించిన డీక్లెర్క్.. క్రికెట్‌లోనూ వండర్ గర్ల్ అనిపించుకుంటోంది. భారత్‌పై మెరుపు హాఫ్ సెంచరీతో మొదలైన ఆమె పరుగుల ప్రవాహం.. పాక్‌పై సుడిగాలి ఇన్నింగ్స్ వరకూ నిరాటంకంగా కొనసాగుతుండడం విశేషం.జాతీయ జట్టుకు ఎంపికవ్వడమే గొప్ప అనుకుంటే..



అంతర్జాతీయ వేదికల్లో దేశాన్ని గెలిపించడం మహోన్నతమైన విషయం. ప్రస్తుతం వన్డే ప్రపంచ కప్‌లో నడినే డీక్లెర్క్ తమదేశ ప్రజలు గర్వపడేలా ఆడుతోంది. ఒకప్పుడు హాకీ, జావెలిన్ త్రో ఆటల్లో రాణించిన.. తను క్రికెట్ వైపు మళ్లింది. 2017లో భారత జట్టుపైనే అరంగేట్రం చేసిన డీక్లెర్క్ బలం ఆమె పవర్ హిట్టింగ్. అలవోకగా సిక్సర్లు బాదడం.. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా పరుగులు సాధించడం ఈ యంగ్‌స్టర్ ప్రత్యేకత. మూడేళ్ల తర్వాత టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన తను.. 2023లో పాకిస్థాన్‌పై సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకుంది. బిగ్‌బాష్ లీగ్, ది హండ్రెడ్, డబ్ల్యూపీఎల్.. వంటి ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ దుమ్మురేపుతున్న డీక్లెర్క్.. పదమూడో సీజన్ మహిళల వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికా ట్రంప్ కార్డ్‌గా మారింది.టెయిలెండర్‌గా క్రీజులోకి వస్తున్న డీక్లెర్క్.. వీరకొట్టుడుతో మేటి బౌలర్లను సైతం హడలెత్తిస్తోంది. విశాఖపట్టణంలో భారత బౌలర్ల విజృంభణతో ఓటమి అంచున నిలిచిన జట్టును ఒంటిచేత్తో గెలిపించిందీ పవర్ హిట్టర్. ప్రధాన పేసర్ అయిన క్రాంతి గౌడ్ ఓవర్లో సిక్సర్లతో చెలరేగిన ఈ చిచ్చరపిడుగు.. నమ్మశక్యంకాని ఇన్నింగ్స్(84 నాటౌట్ : 54 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్ల)తో టీమిండియాకు షాకిచ్చింది.

# ఒక బెర్తు.. మూడు జట్లు

## ఆసక్తికరంగా వరల్డ్ కప్ సెమీస్ రేసు

ముంబై: భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న మహిళల వన్డే ప్రపంచకప్‌లో సెమీస్ రేసు రసవత్తరంగా మారింది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఇప్పటికే తమ బెర్తులను ఖాయం చేసుకోగా ఆఖరి బెర్తు ఎవరిదా? అన్నదానిపై ఆసక్తి నెలకొంది. సెమీస్ రేసులో భారత్, న్యూజిలాండ్, శ్రీలంక నిలిచాయి. లీగ్ దశలో మరో ఆరు మ్యాచ్‌లు మాత్రమే మిగిలున్న ఈ టోర్నీలో సెమీస్ చేరుకోబోయే నాలుగో జట్టు ఏదనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో సెమీస్ చేరాలంటే ఏయే జట్టుకు అవకాశాలెలా ఉన్నాయో చూద్దాం.టోర్నీలో రెండు మ్యాచ్‌లు గెలిచి తర్వాత




మూడు మ్యాచ్‌లలోనూ గెలుపు అంచుల దాకా వచ్చి హ్యాట్రిక్ ఓటములకు గురైన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సెమీస్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. ఆడిన ఐదు మ్యాచ్‌లలో రెండు గెలిచి నాలుగు పాయింట్ల (నెట్ రన్ రేట్ 0.526)తో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్న టీమ్ండియాకు తర్వాత ఆడనున్న రెండు మ్యాచ్‌లు కీలకం. ఈ రెండూ గెలిస్తే ఇతర లెక్కలతో సంబంధం లేకుండా 8 పాయింట్లతో భారత్ సెమీస్‌కు అర్హత సాధిస్తుంది.కవేళ కివీస్‌తో మ్యాచ్ ఓడినా ఉమెన్ ఇన్ బ్లూకు నాకౌట్ దశకు చేరే అవకాశముంది. కివీస్ తమ ఆఖరి మ్యాచ్ (ఇంగ్లండ్‌తో)లో ఓడిపోయి భారత్.. బంగ్లాదేశ్‌తో పోరులో భారీ తేడాతో గెలుపొందితే మన అమ్మాయిలు సెమీస్ చేరుతారు. ఇక కౌర్ సేన ఆడబోయే రెండు మ్యాచ్‌లూ వర్షం వల్ల రైద్దైతే సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారుతాయి. అప్పుడు ఇంగ్లండ్.. కివీస్‌ను ఓడించాల్సి ఉంటుంది. శ్రీలంక గనక తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడిస్తే ఆ జట్టుకు ఆరు పాయింట్లు చేరతాయి. అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకమవనుంది.మరోవైపు ఐదు మ్యాచ్‌లలో ఒకటి మాత్రమే గెలిచి 4 పాయింట్లతో (నె.ర.రే. -0.245) ఐదో స్థానంలో ఉన్న కివీస్‌కూ సెమీస్ అవకాశాలు మెండుగానే ఉన్నాయి. తమ తదుపరి మ్యాచ్‌లో ఆ జట్టు భారత్‌ను ఓడించి.. ఇంగ్లండ్‌తో ఓడినా ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లా టీమ్‌ఇండియాకు షాకిస్తే కివీస్ సెమీస్‌కు వెళుతుంది. ఒకవేళ భారత్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రైద్దైతే ఇంగ్లండ్‌పై గెలిచినా ఆ జట్టు లాస్ట్-4కు చేరుతుంది. ఈ నేపథ్యంలో గురువారం (అక్టోబర్ 23న) భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగబోయే మ్యాచ్ సెమీస్‌కు ఎవరు చేరుతారా? అని నిర్ణయించేదే.శ్రీలంక అధికారికంగా రేసులో లేకపోయినా ఆ జట్టుకు అవకాశాల్లేకపోలేదు. కానీ ఆ జట్టు సెమీస్ చేరాలంటే అద్భుతాలు జరగాలి. తమ చివరి లీగ్ మ్యాచ్‌లో ఆ జట్టు పాక్‌పై గెలవడమే గాక భారత్ ఆడే రెండు మ్యాచ్‌ల్లో ఓడాలి. అంతేగాక ఇంగ్లండ్.. న్యూజిలాండ్‌ను ఓడించాలి. టోర్నీలో ఒక్క విజయమూ లేని పాక్ అధికారికంగా నిష్క్రమించకపోయినప్పటికీ ఆడిన ఆరింట్లో నాలుగు ఓడిన ఆ జట్టుకు సెమీస్ అవకాశాలైతే లేవు.

# అందుకే కోహ్లి, రోహిత్ విఫలమయ్యారు: బ్యాటింగ్ కోచ్

సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు. భారీ అంచనాలతో ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్, కోహ్లీ కనీసం రెండంకెల స్కోర్ కూడా చేయలేదు. దాంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. వారి వైఫల్యం టీమిండియా పతనాన్ని శాసించింది.అయితే కోహ్లీ, రోహిత్ వైఫల్యానికి వాతావరణమే కారణమని టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ వెల్లడించాడు. ఒక్క మ్యాచ్‌లో రాణించలేకపోయినంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. రోహిత్, విరాట్‌కు ఎంతో అనుభవం ఉందని, ఎలా ఫామ్ అందుకోవాలో వారికి తెలుసని చెప్పాడు.ఏఔఆ లబ ంజూ: మ్యాచ్ విన్నర్‌పై వేటు.. ఆస్ట్రేలియాతో తొలి వన్డే ఆడే భారత తుది జట్టు ఇదే!ఏఔఆ లబ ంజూ: మ్యాచ్ విన్నర్‌పై వేటు.. ఆస్ట్రేలియాతో తొలి వన్డే ఆడే భారత తుది జట్టు ఇదే!'రోహిత్, విరాట్ కోహ్లీ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు ఆటకు దూరమయ్యారని అనుకోవడం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఐపీఎల్ ఆడారు. ఇప్పుడు అత్యుత్తమంగా సన్నద్ధమయ్యారు. అయితే తొలి వన్డేకు వర్షం పలుమార్లు అంతరాయం కలిగించింది. వాతావరణం వల్ల ఆటపై ఏకాగ్రత కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఆసీస్ ముందుగా బ్యాటింగ్ చేసినా ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యేవి.ఇన్నింగ్స్‌కు నాలుగైదు సార్లు అంతరాయం కలిగింది. సీనియర్ ప్లేయర్లకు గొప్ప అనుభవం ఉంది. ఆస్ట్రేలియాకు రాకముందు మంచిగా ప్రాక్టీస్ చేశారు. ఇప్పుడు ఒక్క మ్యాచ్‌లో సరిగా ఆడనంత మాత్రాన వారి ఆటను జడ్జ్ చేయాల్సిన అవసరం లేదు. ఫిట్‌నెస్ విషయంలోనూ వారికి ఏలాంటి ఇబ్బంది లేదు. మంచి టచ్‌లో ఉన్నారు. నెట్స్‌లో బాగా ప్రాక్టీస్ చేశారు. రెండో వన్డేలో తప్పకుండా రాణిస్తున్నారు.'అని సితాన్షు కోటక్ చెప్పుకొచ్చాడు.మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా గురువారం అడిలైడ్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. వర్షం అంతరాయం కలిగించిన తొలి వన్డేలో ఆసీస్ విజయం సాధించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచిన విషయం తెలిసిందే. దాంతో అడిలైడ్ వన్డే టీమిండియాకు చావో రేవోగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరీస్‌లో నిలవనుంది. లేదంటే సిరీస్ ఆసీస్ కైవసం కానుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# సర్ఫరాజ్ ఖాన్‌కు మొండిచెయ్యి.. కాంగ్రెస్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ను బీసీసీఐ పక్కనపెట్టేసింది. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగే ఇండియా ఏ జట్టును ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ బృందంలో సర్ఫరాజ్ ఖాన్ లేకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. భారతీయ జట్టు ఎంపిక ప్రక్రియలో మతపరమైన పరిణామాలు జరుగుతున్నట్లు కాంగ్రెస్ నేత షమా మొహమ్మద్ ఆరోపించారు. ఆ ఇంటి పేరు ఉన్నందుకే సర్ఫరాజ్‌ను ఎంపిక చేయలేదా అని ఆమె అడిగారు. ఇలాంటి అంశాల్లో చీఫ్ కోచ్ గౌతం గంభీర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో తమకు తెలుసు అని ఆమె పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. క్రికెట్ జట్టును మతం ఆధారంగా విభజించాలని చూస్తున్నట్లు బీజేపీ ఆరోపించింది.వాస్తవానికి సర్ఫరాజ్ ఖాన్ చివరిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఆడాడు. ఇక గాయం వల్ల ఇటీవల ఆస్ట్రేలియా ఏతో జరిగిన సిరీస్‌కు కూడా ఎంపిక చేయలేదు. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగే సిరీస్ కోసం భారత కెప్టెన్‌గా రిషబ్ పంత్‌ను ఎంపిక చేశారు. రిషబ్ మళ్లీ జట్టులోకి రావడం వల్ల సర్ఫరాజ్‌ను పక్కనపెట్టేశారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై రాజకీయ వివాదం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి షమా మొహమ్మద్ ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# లెఫ్టినెంట్ కల్నల్‌గా నీరజ్ చోప్రా

న్యూఢిల్లీ: భారత మేటి జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం దక్కింది. జావెలిన్ సూపర్ స్టార్ నీరజ్ చోప్రాకు భారతీయ ఆర్మీలో గౌరవప్రదమైన లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంక్‌ను అందజేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఆయన్ను ఆ ర్యాంక్‌తో సన్మానించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరజ్ చోప్రా కుటుంబం కూడా ఈ ఈవెంట్‌ను ప్రత్యక్షంగా వీక్షించింది.పట్టుదలకు, దేశభక్తికి నీరజ్ చోప్రా నిదర్శనమని రాజ్‌నాథ్ అన్నారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం నీరజ్ చోప్రా నియామకం ఏప్రిల్ 16వ తేదీన జరిగింది. జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా నయిబ్ సుబేదార్ ర్యాంకుతో నీరజ్ చోప్రా 2016 ఆగస్టులో భారతీయ సైన్యంలో చేరారు. నీరజ్ చోప్రాకు గతంలో పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న , అర్జున అవార్డులు దక్కాయి. పరమ విశిష్ట సేవా మెడల్, విశిష్ట సేవా మెడల్ కూడా ఆయన గెలుచుకున్నారు



2020లో టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో రజత పతకం సాధించాడు. 2023 వరల్డ్ అథ్లటిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాడు. ఏషియన్, కామన్‌వెల్త్ గేమ్స్‌తో పాటు డైమండ్ లీగ్‌ల్లోనూ అతను స్వర్ణ పతకాలు గెలుచుకున్నాడునీరజ్ చోప్రా తన జావెలిన్‌ను అత్యుత్తమంగా 90.23 మీటర్ల దూరం విసిరి రికార్డు సృష్టించాడు. నీరజ్ సాధించిన విజయాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ కీర్తించారు. రాబోయే తరాలకు ఇన్‌స్పిరేషన్‌గా ఆయన నిలుస్తారన్నారు. పట్టుదలకు, క్రమశిక్షణకు నీరజ్ ఆదర్శప్రాయుడన్నారు.

# అది అపోహే.. అలా ఎవరూ ఆడరు: సునీల్ గవాస్కర్

కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్లు సరిగ్గా ఆడరనే వాదనను టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తప్పుబట్టాడు. ఇది అపోహ మాత్రమేనని, ఇలా ఎవరూ ఆడరని స్పష్టం చేశాడు. రోహిత్ శర్మ నుంచి టీమిండియా వన్డే సారథ్య బాధ్యతలను శుభ్‌మన్ గిల్ అందుకున్న సంగతి తెలిసిందే. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌తో శుభ్‌మన్ గిల్ వన్డే సారథ్యం మొదలవ్వగా.. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. దాంతో కొత్త కెప్టెన్ నాయకత్వంలో పాత సారథి ఆడకపోవడం కొత్త కాదని ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు.ఈ వాదనపై తాజాగా మాట్లాడిన గవాస్కర్ అసహనం వ్యక్తం చేశాడు. ఇలా ఏ ఆటగాడు చేయడని స్పష్టత ఇచ్చాడు. 'గత కొన్నేళ్లుగా భారత అభిమానులకు ఓ అపోహ ఉంది. కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్ సరిగ్గా ఆడడని భావించడం అలవాటుగా మారిపోయింది. తమ అత్యుత్తమ క్రికెట్‌ను ప్రదర్శించకుండా నూతన కెప్టెన్‌ను ఇబ్బంది పెడుతున్నారంటూ కామెంట్స్ చేస్తారు. వారికి నిజంతో పనిలేదు. అసలు వాస్తవం ఏంటంటే.. కెప్టెన్సీ మార్చాక అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వకపోతే జట్టులో నుంచి తప్పిస్తారని కూడా ఆటగాడికి తెలుసు. అలాంటప్పుడు సారథ్యం కోల్పోయినందుకు ఎంత బాధపడినా.. ఏ ఆటగాడు కూడా ఉద్దేశపూర్వకంగా సరిగ్గా ఆడకుండా ఉండడు.ఇద్దరు సీనియర్ ఆటగాళ్లను నయా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ హ్యాండిల్ చేయగలడా? చాలా మందికి ఉన్న సందేహం. వన్డే సిరీస్‌కు ముందే శుభ్‌మన్ గిల్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. కెప్టెన్‌గా వచ్చినా సరే వారిద్దరితో తన సంబంధాలు ఎప్పటిలానే కొనసాగుతాయని తెలిపాడు. అవసరమైనప్పుడు వారి సూచనలు, సలహాలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయనని కూడా చెప్పాడు. ఈ ఇద్దరి వల్ల గిల్‌కే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. అత్యుత్తమ వన్డే ప్లేయర్లు జట్టులో ఉంటే కెప్టెన్‌కే లాభం.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు






# వారసుడితో తొలి దివాళీ సెలబ్రేషన్స్ జరుపుకున్న మెగా ఫ్యామిలీ!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బడా ఫ్యామిలీ గా గుర్తింపు తెచ్చుకుంది మెగా ఫ్యామిలీ. ఈ ఫ్యామిలీలో నిన్న దీపావళి సెలబ్రేషన్స్ అంబరాన్ని ఉంటాయి. అటు చిరంజీవి ఆయన సతీమణి సురేఖ కొణిదెల సినీ నటులైన వెంకటేష్, నాగార్జున, నయనతార కుటుంబాలను ప్రత్యేకంగా ఆహ్వానించి తమ ఇంట దీపావళి ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటు మరొకవైపు మెగా బ్రదర్ గా పేరు సొంతం చేసుకున్న నాగబాబు కూడా తన వారసుడితో కలిసి మొదటి దీపావళి పండుగ సెలబ్రేషన్స్ ను తన ఇంట్లో ఘనంగా జరుపుకున్నారు. ఒనాగబాబు ఆయన సతీమణి పద్మజ తోపాటు కొడుకు వరుణ్ తేజ్, కోడలు లావణ్య త్రిపాఠి, కూతురు నిహారిక కొణిదెల అందరూ కలిసి తమ ఇంట్లోకి ఈ ఏడాది అడుగుపెట్టిన వారసుడితో తొలి దీపావళి జరుపుకోవడం చాలా సంతోషంగా అనిపిస్తుంది అంటూ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. తాజాగా వారసుడి రాకతో తమ ఇంట్లో దీపాల వెలుగు ప్రారంభం అయ్యిందని.. అలాంటి వారసుడితో కలిసి తొలి దీపావళి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ప్రస్తుతం నాగబాబు , వరుణ్ తేజ్ ఫ్యామిలీకి సంబంధించిన ఈ దీపావళి సెలబ్రేషన్స్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఫ్యామిలీ అంతా ఒకే చోట చేరి ఇలా సంతోషంగా గడపడం చూసి అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇకపోతే మెగా వారసుడిగా, ప్రిన్స్ హీరోగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన వరుణ్ తేజ్.. ప్రముఖ సినీనటి లావణ్య త్రిపాఠి తో కొంతకాలం పాటు రహస్యంగా ప్రేమాయణం సాగించిన విషయం తెలిసిందే. మధ్యలో సోషల్ మీడియాలో ఈ జంట పై ఎన్నో రూమర్స్ వినిపించినా.. ఎక్కడ కూడా వీరు బయట పెట్టలేదు. కానీ 2023 ద్వితీయార్థంలో నిశ్చితార్థం చేసుకొని అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఆ తర్వాత అదే ఏడాది నవంబర్ 1న ఇటలీలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య డెస్టినేషన్ వివాహం చేసుకున్నారు. ఇకపోతే వీరిద్దరూ తొలిసారి 'మిస్టర్' అనే సినిమాలో నటించారు. ఆ తర్వాత అంతరిక్షం సినిమాతో తమ ప్రేమ బంధం బలపడినట్లు సమాచారం. గత ఏడాది చివర్లో గర్భం దాల్చిన లావణ్య త్రిపాఠి ఈ ఏడాది సెప్టెంబర్ 9వ తేదీన పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఇక 2025 అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా తమ కొడుకుకి వాయువ్ తేజ్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం కొడుకుతో మధుర క్షణాలను గడుపుతూ ఇటు కెరియర్ లో కూడా బిజీగా మారిపోయింది ఈ జంట. వరుణ్ తేజ్ సినిమాల విషయానికి వస్తే.. చివరిగా మట్కా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన వరుణ్ తేజ్.. ఈ సినిమాతో డిజాస్టర్ ను చవిచూశారు. ఇప్పుడు తొలిసారి మేర్లపాక గాంధీ దర్శకత్వంలో హారర్ కామెడీ జానర్లో ఒక సినిమా చేస్తున్నారు. అలాగే దర్శకుడు విక్రమ్ సిరికొండతో కూడా ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ చేస్తున్నట్లు సమాచారం. లావణ్య త్రిపాఠి సినిమాల విషయానికి వస్తే.. తల్లి అయిన తర్వాత ఇటీవల విడుదలైన చిత్రం థానల్. అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలైన ఈ తమిళ్ క్రైమ్ సస్పెన్స్ సర్వైవల్ థ్రిల్లర్ ఇది. ఈ చిత్రం తెలుగు, తమిళ్, హిందీ భాషలలో ఏకకాలంలో విడుదలైంది. ఇప్పుడు ఈమె సతీ లీలావతి చిత్రంతో పాటు సొరంగం అనే చిత్రంలో కూడా నటిస్తోంది.



# రవితేజ 'సార్'.. కచ్చితంగా అలా ఉండేది కాదు..!





కొన్ని కథలు రాసుకున్నప్పుడు ఒక హీరోకి అనుకుని తీరా అతనితో కుదరక వేరే హీరోతో చేసి సక్సెస్ కొడతారు. అలానే రెండేళ్ల క్రితం వచ్చిన సార్ సినిమా కూడా డైరెక్టర్ వెంకీ అట్లూరి అసలు ఆ కథని ఒక హీరోకి రాసుకుంటే అది కాస్త ఆ హీరో వేరే కమిట్మెంట్ ల వల్ల మిస్ అవ్వడంతో ధనుష్ దగ్గరకి వెళ్లింది. ఐతే సార్ సినిమా వెంకీ అట్లూరి ముందు చెప్పింది ఎవరికంటే మన మాస్ మహారాజ్ రవితేజకి అని తెలుస్తుంది. లేటేస్ట్ గా మాస్ జాతర ప్రవెూషనల్ ఇంటర్వ్యూన్ లో భాగంగా వెంకీ అట్లూరి యాంకర్ గా రవితేజ స్పెషల్ చిట్ చాట్ చేశాడు. రవితేజ అలాంటి డిఫరెంట్ అటెంప్ట్ చేసిన ప్రతిసారి.. అందులోనే సార్ కథ ముందు రవితేజ గారితో చేయాలని అనుకున్నా కానీ ఆయన డేట్స్ కుదరక ధనుష్ గారితో చేశా అన్నాడు వెంకీ. ఐతే రవితేజ తో సార్ వెంకీ ఈ అటెంప్ట్ ఎలా చేయాలని అనుకున్నాడన్న డౌట్ మొదలైంది. ఎందుకంటే రవితేజ అలాంటి డిఫరెంట్ అటెంప్ట్ చేసిన ప్రతిసారి కూడా అంతగా వర్క్ అవుట్ అవ్వలేదు. రవితేజ ఏరి కోరి చేసిన సినిమాలు.. స్పెషల్ ఇంట్రెస్ట్ తో చేసిన ప్రయత్నాలు కూడా మిస్ ఫైర్ అయ్యాయి. సార్ కథ.. కథనం కూడా గ్రిప్పింగ్ గా ఉంటాయి. ధనుష్ లాంటి నటుడు ఆ సినిమా చేశాడు కాబట్టి అతని మీద ఎలాంటి ఎక్స్ పెక్టేషన్స్ ఉండవు కాబట్టి వర్క్ అవుట్ అయ్యింది. ఐతే రవితేజ సార్ సినిమా చేసుంటే మాత్రం రవితేజ మార్క్ కామెడీ లేదు, మాస్ యాక్షన్ లేదు, ఎంటర్టైన్మెంట్ లేదని ఆడియన్స్ భావిస్తారు. రవితేజకి కొత్త కథలు.. ప్రయోగాలు చేయాలని ఉంటుంది. కానీ ఫ్యాన్స్ ఆయన్ను అలా ఎంటర్టైనింగ్ సినిమాలే చేస్తే చాలని అంటుంటారు. రవితేజ మాస్ జాతర సినిమాతో కంబ్యాక్.. ఐతే రవితేజ చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలం అవ్వడం వల్ల ఇలా జరిగింది కానీ సార్ సినిమా రవితేజ చేసినా ఆయన ఎనర్జీ తోడై ఉండేదని కొందరు ఆడియన్స్ అంటున్నారు. మాస్ రాజా రవితేజ మాస్ జాతర సినిమాతో కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ధమాకా తర్వాత సరైన సక్సెస్ లేని రవితేజ మాస్ జాతర మీద చాలా నమ్మకంగా ఉన్నారు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కిన మాస్ జాతర సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగ వంశీ నిర్మించారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్ గా నటించింది.

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?

తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే. అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అద్దం పడుతుంది. తమిళ్ డైరెక్టర్ తో ప్రయత్నమా? తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు 'కాదల్ టూ కల్యాణం', 'అవల్', 'నెట్రికన్' ,' ది విలేజ్' లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి. క్లారిటీ వచ్చేదెప్పుడు? అందులో 'ది విలేజ్ 'అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు.

# కళ్యాణ్ రామ్ సర్‌ప్రైజింగ్ లుక్ అదుర్స్

నందమూరి కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. విజయశాంతిని ఆ సినిమాలో నటింపజేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. కమర్షియల్‌గా కళ్యాణ్ రామ్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా నటుడిగా ప్రతి సినిమాకు మంచి పేరును సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం నందమూరి కళ్యాణ్ రామ్ మంచి కథల కోసం వెయిట్ చేస్తున్నాడు. ఇప్పటికే ఆయన వద్ద ఒకటి రెండు కథలు ఫైనల్ చేసి ఉన్నాయని, వాటిని త్వరలోనే పట్టాలెక్కించేందుకు రెడీ అవుతున్నాడని సమాచారం అందుతోంది. ఆకట్టుకునే విధంగా నందమూరి కళ్యాణ్ రామ్ ఈసారి సినిమాతో రావాలని ఆశ పడుతున్నాడు. అందుకే కాస్త ఆలస్యం అయినా పర్వాలేదు అని ఈ నందమూరి హీరో వెయిట్ అండ్ సీ అన్నట్లుగా తన సినిమాను లేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ లుక్... ఈ గ్యాప్‌లో నందమూరి కళ్యాణ్ రామ్ కథలు వినడంతో పాటు ఫిజిక్ విషయంలో దృష్టి పెట్టినట్లుగా ఉన్నాడు. అందుకే తాజాగా ఆయన లుక్ ను చూసి చాలా మంది సర్‌ప్రైజ్ అవుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రీక్ గాడ్ లుక్‌లో కళ్యాణ్ రామ్ కండలు తిరిగిన బాడీతో వావ్ అనిపిస్తున్నాడు. వయసు పెరుగుతున్నా కొద్ది కళ్యాణ్ రామ్ మరింత హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడు అంటే లేడీ ఫ్యాన్స్ సైతం కామెంట్స్ చేస్తున్నారంటే ఏ స్థాయిలో ఆయన లుక్ ఉందో అర్థం చేసుకోవచ్చు. కళ్యాణ్ రామ్ తాజా మేకోవర్, ఫిజిక్ ను చూస్తూ ఉంటే వచ్చే సినిమాలో ఖచ్చితంగా మంచి సాలిడ్ కంటెంట్‌తో, సాలిడ్ లుక్‌తో కనిపించే అవకాశాలు ఉన్నాయని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కళ్యాణ్ రామ్ కొత్త సినిమా... కళ్యాణ్ రామ్ ప్రస్తుతం ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నాడని, ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమా షూటింగ్ ప్రారంభించేందుకు మరో వైపు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎప్పటిలాగే ఈ సినిమాను సైతం నందమూరి తారక రామారావు ఆర్ట్స్ బ్యానర్ పై స్వయంగా కళ్యాణ్ రామ్ నిర్మించే అవకాశాలు ఉన్నాయి. కళ్యాణ్ రామ్ సినిమా ప్రారంభించేందుకు గాను ఇలా ముందస్తు బాడీ బిల్డింగ్ చేస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతానికి సినిమా షూటింగ్ విషయంలో క్లారిటీ లేదు, దర్శకుడు ఎవరు, ఇతర విషయాలపై క్లారిటీ లేదు. కానీ ఆ సినిమాలో కళ్యాణ్ రామ్ లుక్ విషయంలో, ఆయన ఫిజిక్ విషయంలో చాలా క్లారిటీగా ఉంది. ఆయన సాలిడ్ లుక్‌తో కనిపిస్తాడనే విశ్వాసంను అభిమానులు ఇప్పటి నుంచే వ్యక్తం చేస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**